క్లుప్తంగా

నేడు బడేవలసలో 'జగనన్న ఆరోగ్య సురక్ష'

మెంటాడ: మండలంలోని బడేవలస గ్రామంలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో త్రివిక్రమ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వివిధ విభాగాలకు చెందిన ఆరుగురు స్పెషలిస్ట్ వైద్యులు ఆరోగ్య తనిఖీలు చేసి, ఉచితంగా మందులు అందజేస్తారని, రోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయాలి



జయితి పాఠశాలలో ఏర్పాటు చేసిన ఇంకుడు గుంతను పరిశీలిస్తున్న ఎంపీడీవో త్రివిక్రమ్

మెంటాడ: పాఠశాలల్లో ఇంకుడుగుంతలు ఏర్పాటు చేయాలని ఎంపీడీవో త్రివిక్రమ్ తెలిపారు. గురువారం మండలంలోని జయితి గ్రామ జెడ్పీ ఉన్నత పాఠశాలను సందర్శించిన ఆయన అక్కడ ఏర్పాటు చేసిన ఇంకుడుగుంత(రూఫ్ వాటర్ హార్వేస్టింగ్ స్ట్రక్చర్)ను పరిశీలించారు. వృథాగా పోతున్న వర్షపునీటిని ఒడిసిపట్టేలా ఇంకుడుగుంతలు ఏర్పాటు చేయాలని, దీంతో భూగర్భ జలాలను పరిరక్షించేందుకు అవకాశం ఉంటుందన్నారు. భవిష్యత్‌లో నీటి ఇబ్బందులు తలెత్తవన్నారు. ఎస్ఆర్‌జీఎస్ నిధులు రూ.1.30 లక్షలతో ఈ ఇంకుడుగుంత ఏర్పాటు జరిగిందన్నారు.

సబ్ స్టేషన్‌లో ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు

వంగర: మండల కేంద్రంలోని విద్యుత్ సబ్‌స్టేషన్‌లో కొత్త ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు ప్రక్రియ పూర్తయింది. భారీ క్రేన్ సహాయంతో ట్రాన్స్‌ఫార్మర్‌ను గురువారం ఏర్పాటు చేశారు. ఈ నెల 4వ తేదీ ఉదయం ఆరున్నర గంటల సమయంలో యార్డులో ఉన్న పవర్ ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోయింది. అప్పటి నుంచి మండలంలోని సుమారు 20 గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. కింజంగి విద్యుత్ సబ్‌స్టేషన్ నుంచి తాత్కాలికంగా విద్యుత్ సరఫరా చేశారు. సమస్య శాశ్వత పరిష్కారానికి గాను ఏడీఈ బీవీ ఫణీంద్రకుమార్, ఏఈ కె. వినయ్‌కుమార్ పర్యవేక్షణలో కొత్త ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేశారు.

రాష్ట్రస్థాయి పోటీలకు వంగర విద్యార్థులు



విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ బాలరాజు, సిబ్బంది

వంగర: స్కూల్‌గేమ్స్ రాష్ట్ర స్థాయి పోటీలకు వంగర ఆర్‌సీఎం స్కూల్‌కు చెందిన పది మంది విద్యార్థులు ఎంపికై నట్లు ప్రిన్సిపాల్ బాలరాజు తెలిపారు. అండర్-17 వాలీబాల్ పోటీలకు ఎస్.రాజేష్, ఎ.ప్రేమ్‌కుమార్.. త్రోబాల్ పోటీలకు పి.లోకేష్, కె.చందు, పి.జాహ్నవి, ఎస్.భార్గవి.. అండర్-14 త్రోబాల్ విభాగంలో ఎస్.హర్షిత, డి.ప్రణతి, బి.అఖిల్, బి.జశ్వంత్ ఎంపికయ్యారన్నారు. ఈ మేరకు విద్యార్థులను గురువారం ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో పీఈటీ అరసాడ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

శుచి, శుభ్రత పాటించాలి..



రికార్డులు పరిశీలిస్తున్న ఎంఈఓ యాగాటి దుర్గారావు

రాజాం: ప్రభుత్వ కస్తూరీబా గాంధీ బాలికల విద్యాలయంలో శుచి, శుభ్రత పాటించాలని ప్రత్యేకాధికారి సావిత్రికి ఎంఈఓ యాగాటి దుర్గారావు సూచించారు. మండలంలోని గురవాంలో గల కేజీబీవీని గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులు పరిశీలించి, సీఆర్‌టీల హాజరుపై ఆరా తీశారు. అలాగే విద్యార్థుల మానసిక సామర్థ్యాలను అంచనా వేశారు. విద్యార్థినులు బాగా చదువుకునేలా ప్రోత్సహించాలని ప్రత్యేకాధికారికి సూచించారు.

నీలమ్మతల్లికి ముర్రాటలు



ముర్రాటలతో మహిళలు

సంతకవిటి: మండలంలోని శ్రీహరినాయుడుపేటలో నీలమ్మతల్లికి గురువారం ముర్రాటలు సమర్పించారు. మహిళలు ముర్రాటలతో మేళతాళాల నడుమ ఆలయానికి చేరుకుని అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. ప్రతి ఏటా ఉభాలు పూర్తయిన తర్వాత ముర్రాటలు సమర్పిస్తామని గ్రామపెద్దలు తెలిపారు.

ఆరోగ్య ఆంధ్రప్రదేశే ధ్యేయం

ఆరోగ్య ఆంధ్రప్రదేశే ధ్యేయంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పేరిట రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న వైద్య శిబిరాలకు విశేష స్పందన లభిస్తోంది. బొబ్బిలి, రాజాం నియోజకర్గాల్లోని అన్ని ప్రాంతాల్లో గురువారం ఏర్పాటు చేసిన వైద్య శిబిరాలకు వచ్చిన రోగులకు వైద్యులు ఆరోగ్య తనిఖీలు చేసి, అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. శస్త్ర చికిత్స అవసరమైన వారిని ఆస్పత్రులకు రిఫర్ చేశారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజల ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యమిస్తున్నారని, ప్రజలకు ఆరోగ్య భరోసానిచ్చే ఈ కార్యక్రమాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని ప్రజాప్రతినిధులు కోరారు.

–సాక్షి నెట్‌వర్క్



బాడంగి: రామచంద్రాపురంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంలో రక్త పరీక్ష చేయించుకుంటున్న ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనాయుడు



బొబ్బిలి: మెట్టవలసలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంలో కళ్లద్దాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే శంబంగి



రామభద్రపురం: దుప్పలపూడిలో కళ్లద్దాలు పంపిణీ చేస్తున్న ఎంపీపీ లక్ష్మణరావు, జెడ్పీటీసీ సరస్వతి



రాజాం : శ్యాంపురం వైద్యశిబిరంలో పాల్గొన్న ఎమ్మెల్యే కంబాల జోగులు.



తెర్లాం: నెమలాంలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరానికి హాజరైన రోగులు, ప్రజలు



సంతకవిటి : జీఎన్ పురంలో బాలికను పరీక్షిస్తున్న డాక్టర్



రేగిడి : దేవుదళలో రోగులకు మందులు అందిస్తున్న వైద్య సిబ్బంది



రాజాం సిటీ: పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన శిబిరంలో ఆరోగ్యసేవలపై ఆరా తీస్తున్న ఎమ్మెల్యే కంబాల జోగులు, తదితరులు



వంగర: బాగెంపేటలో జగనన్న ఆరోగ్య శిబిరం



తెర్లాం: నెమలాంలో పౌష్టికాహార స్టాల్‌ను తిలకిస్తున్న అధికారులు, ప్రజా ప్రతినిధులు

సంక్షేమ పాలనకు కేరాఫ్ సీఎం జగన్

- గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనాయుడు



ఇంటింటికీ వెళ్లి, సంక్షేమ పాలనను వివరిస్తున్న ఎమ్మెల్యే శంబంగి

తెర్లాం: పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతికి అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి, సంక్షేమ పాలనకు కేరాఫ్ అడ్రస్‌గా సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నిలిచారని ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనాయుడు అన్నారు. మండలంలోని పెరుమాళి గ్రామంలో గురువారం సాయంత్రం నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ఇంటింటికీ వెళ్లి, ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, అమలుచేస్తున్న పథకాలు వివరించారు. ఏవైనా సమస్యలున్నా, అర్హులై ఉండి ఎవరికైనా పథకాలు అందకపోయినా వెంటనే తెలియజేయాలన్నారు. ఈ క్రమంలో పలువురు ఆయన దృష్టికి తీసుకువచ్చిన చిన్నచిన్న సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. రాష్ట్ర చరిత్రలో గతంలో ఏ ముఖ్యమంత్రి అమలు చేయనన్ని సంక్షేమ పథకాలను అమలు చేసిన ఘనత సీఎం జగన్‌దేనన్నారు. పార్టీలకతీతంగా అర్హతే ప్రామాణికంగా అన్ని వర్గాల ప్రజలకు పథకాలు అందిస్తున్నారన్నారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా పాలన కొనసాగిస్తున్నారని, అన్ని వర్గాలు బాగుపడేలా ముఖ్యమంత్రి అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. 2024లోనూ ఇదే వైఎస్సార్ సీపీ ప్రభుత్వాన్ని ఆశీర్వదించి, మళ్లీ సీఎం జగనన్నను ముఖ్యమంత్రిని చేయాలని ఎమ్మెల్యే కోరారు. కార్యక్రమంలో బొబ్బిలి, తెర్లాం ఎంపీపీల ప్రతినిధులు ఎస్.వేణుగోపాలనాయుడు, ఎన్.బాబ్జీరావు, వైస్ ఎంపీపీలు సి.హెచ్. సత్యనారాయణ, రమాదేవి, జెడ్పీటీసీ ప్రతినిధి రామారావు, బొబ్బిలి ఏఎంసీ చైర్మన్ బి. శ్రీనివాసరావు, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు టి.సత్యంనాయుడు, సర్పంచ్ హేమలత, ఎంపీడీవో ఎస్.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నేడు పార్టీ విస్తృత స్థాయి సమావేశం

బాడంగి: బొబ్బిలిలోని సూర్య రెసిడెన్సీలో శుక్రవారం వైఎస్సార్ సీపీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనాయుడు గురువారం తెలిపారు. ఉదయం 10 గంటలకు జరిగే ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా పార్టీ జిల్లా ఇన్‌చార్జ్ వై.వి.సుబ్బారావు, మంత్రి బొత్స సత్యనారాయణ, ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, పార్టీ జిల్లా అధ్యక్షుడు, జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు హాజరవుతారని, ఆంధ్రప్రదేశ్‌కు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డే ముఖ్యమంత్రి ఎందుకు కావాలన్న కార్యక్రమ నిర్వహణపై దిశానిర్దేశం చేస్తారన్నారు.

ఉప్పర్నాయుడువలసలో పొలంబడి



పొలంబడిలో పాల్గొన్న వ్యవసాయ సిబ్బంది

రేగిడి: మండలంలోని ఉప్పర్నాయుడువలసలో వైఎస్సార్ పొలంబడి కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఓ మురళీకృష్ణ మాట్లాడుతూ, తెగుళ్ల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయం మాస్టర్ ట్రైనీ కిరణ్, సర్పంచ్ కరణం గోవిందరావు, ఐసీఆర్‌పీలు, రైతులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల తనిఖీ



అంబఖండి అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలిస్తున్న సూపర్‌వైజర్ నూకాలమ్మ

రేగిడి: అంగన్‌వాడీ కేంద్రాలను సక్రమంగా నిర్వహించాలని బూరాడ సెక్టార్ ఐసీడీఎస్ సూపర్‌వైజర్ నూకాలమ్మ సూచించారు. మండలంలోని బూరాడ, లింగాలవలస, అంబఖండి, తదితర గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాలను గురువారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా రికార్డులను తనిఖీ చేయడంతో పాటు సిబ్బందితో మాట్లాడారు.

ప్రకృతి సాగు మేలు

రేగిడి: మండలంలోని దేవుదళ గ్రామంలో ప్రకృతి వ్యవసాయం సాగుపై రైతులకు గురువారం అవగాహన కల్పించారు. ప్రకృతి వ్యవసాయం వల్ల కలిగే లాభాలను ఐసీఆర్‌పీ కిరణ్‌కుమార్ వివరించారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు, రైతులు పాల్గొన్నారు.

వాహన తనిఖీలు

వేపాడ: మండలంలోని సోంపురం జంక్షన్ వద్ద విజయనగరం సబ్ డివిజన్ డీఎస్పీ గోవిందరావు స్థానిక పోలీస్ సిబ్బందితో కలిసి గురువారం వాహన తనిఖీలు నిర్వహించారు. ఎస్.కోట నుంచి కొత్తవలస వైపు వెళ్లే ఆటోలు, కారులు, ద్విచక్రవాహనాలను నిలిపి క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అనంతరం వల్లంపూడి పోలీసు స్టేషన్‌ను ఆయన సందర్శించి రికార్డులు పరిశీలించారు. పెండింగ్ , కోర్టులో ఉన్న కేసులు, సాధారణ కేసుల వివరాలపై ఎస్ఐ రాజేష్‌ను ఆరా తీశారు.

ఘనంగా అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం



రమణ మాస్టారును సత్కరిస్తున్న ఉపాధ్యాయ సిబ్బంది

రామభద్రపురం: స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం కె.కామేశ్వరరావు ఆధ్వర్యంలో అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇక్కడి ఉపాధ్యాయ సిబ్బందితో పాటు ఇక్కడి నుంచి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను సన్మానించారు. హెచ్ఎం మాట్లాడుతూ సమాజంలో ఉపాధ్యాయ వృత్తికి ఎనలేని గౌరవం ఉందన్నారు. ప్రతిఒక్కరూ నాణ్యమైన విద్యాబోధన అందిస్తూ పిల్లల ఉన్నతాభివృద్ధికి కృషిచేయాలని ఉపాధ్యాయులను కోరారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ హెచ్ఎం నాగభూషణరావు, ఉపాధ్యాయులు కె. దాలినాయుడు, ఎం.మురళీధర్‌రావు, శశిభూషణరావు, వి.రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

మేలు రకాల చేపలు, రొయ్యలు సాగుచేయాలి



చేపలు, రొయ్యల సాగు బ్రోచర్‌ను విడుదల చేస్తున్న మత్స్య శాఖ శాస్త్రవేత్త, నాక్సా అధికారులు

తెర్లాం: మత్స్యకారులంతా మేలురకాలైన చేపలు, రొయ్యలు సాగు చేయాలని, అలా అయితేనే తక్కువ ఖర్చుతో అధిక ఆదాయం వస్తుందని మత్స్య శాఖ శాస్త్రవేత్త సి.హెచ్.బాలకృష్ణ అన్నారు. గురువారం స్థానిక వెలుగు కార్యాలయంలో నాక్సా ఆధ్వర్యంలో రెండో రోజు మత్స్యకారుల శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన చేపలు, రొయ్యల సాగులో మత్స్యకారులు తీసుకోవాల్సిన యాజమాన్య పద్ధతులు, మేలైన రకాల చేపలు, రొయ్యల ఎంపికపై శిక్షణ ఇచ్చారు. నాక్సా శ్రీకాకుళం జిల్లా ఫీల్డ్ మేనేజర్ పొందూరు రాము మాట్లాడుతూ ఎక్కడున్న ప్రతీ గ్రామంలో మత్స్యకార సంఘాలు ఏర్పాటు చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. చేపలు, రొయ్యలు పెంపకం చేపడుతున్న మత్స్యకారులకు ఈ శిక్షణ తరగతులు ఎంతగానో దోహదపడతాయన్నారు. మోప్డా విశాఖపట్నం అసిస్టెంట్ డైరెక్టర్ ఆర్.ప్రసాద్‌నాయక్ మాట్లాడుతూ చేపలు, రొయ్యలు సాగులో అవలంభించాల్సిన యాజమాన్య పద్ధతులను వివరించారు. అనంతరం చేపలు, రొయ్యల పెంపకం తెలిపే బ్రోచర్‌ను విడుదల చేశారు. కార్యక్రమంలో తెర్లాం సచివాలయ ఫిషరీస్ అసిస్టెంట్ శిరీష తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతల స్వీకరణ

రాజాం సిటీ: రాజాం రూరల్ మండలాల సీఐగా ఎస్.శ్రీనివాసరావు గురువారం బాధ్యతలు స్వీకరించారు. వీఆర్‌లో ఉన్న ఈయనను ఇక్కడకు, ఇక్కడ పనిచేసిన హెచ్.ఉపేంద్ర చీపురుపల్లికి బదిలీ చేస్తు విశాఖ రేంజ్ డీఐజీ ఉత్తర్వులు జారీ చేశారు. విధుల్లో జాయిన్ అయిన వెంటనే శ్రీనివాసరావు కుటుంబ సభ్యులతో బొబ్బిలి రోడ్డులోని పోలిపల్లి పైడితల్లి అమ్మవారిని దర్శించుకున్నారు.

ప్రజాసమస్యల పరిష్కారానికే పర్యటనలు



బొబ్బిలి పట్టణంలోని 21వ వార్డులో పర్యటిస్తున్న మున్సిపల్ చైర్మన్, కమిషనర్

బొబ్బిలి: స్థానిక మున్సిపాలిటీలోని 21వ వార్డు ఇందిరమ్మ కాలనీలో మున్సిపల్ చైర్మన్ ఎస్వీ మురళీకృష్ణారావు, మున్సిపల్ కమిషనర్ ఎస్.శ్రీనివాసరావు, వైఎస్సార్ సీపీ నేతలు చంద్రపూడి రమేష్, బబ్లు తదితరులు గురువారం పర్యటించి, అక్కడి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వార్డుల వారీగా ప్రజల సమస్యలు పరిష్కరించేందుకే తాము పర్యటిస్తున్నామని తెలిపారు.

సకాలంలో ఇళ్ల నిర్మాణాలు



ఇంజినీరింగ్ అసిస్టెంట్లతో సమీక్షిస్తున్న పీడీ శ్రీనివాస్

రాజాం: జగనన్న ఇళ్ల నిర్మాణాలను సకాలంలో పూర్తి చేయించే బాధ్యత ఇంజినీరింగ్ అసిస్టెంట్లపై ఉందని హౌసింగ్ పీడీ శ్రీనివాస్ అన్నారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో రాజాం, రేగిడి, వంగర, సంతకవిటి మండలాల గ్రామ సచివాలయాల ఇంజినీరింగ్ అసిస్టెంట్లతో సమీక్షించారు. ఈ సందర్భంగా మండలాలు, సచివాలయాల వారీగా ఇళ్ల నిర్మాణాలపై సమీక్షించారు. ఇప్పటికీ నిర్మాణాలు ప్రారంభించని లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో హౌసింగ్ డీఈఈలు మురళీ, శ్రీనివాసరావు, రాజాం ఏఈ వేణుగోపాలరావు, తదితరులు పాల్గొన్నారు.

డిప్యూటీ ఈవో పరిశీలన



విద్యార్థులు పరీక్షలు రాస్తున్న విధానాన్ని పరిశీలిస్తున్న డిప్యూటీ ఈవో బ్రహ్మాజీరావు

బాడంగి: మండలంలోని పాల్తేరు గ్రామ జెడ్పీ ఉన్నత పాఠశాలను డిప్యూటీ ఈవో పి.బ్రహ్మాజీరావు గురువారం సందర్శించి, అక్కడ జరుగుతున్న ఎఫ్ఏ-2 పరీక్షలను పరిశీలించారు. అంతకుముందు పాఠశాల పరిసరాలు, నాడు-నేడు పథకం కింద చేపట్టిన అదనపు తరగతి గదుల నిర్మాణం, మధ్యాహ్న భోజనం గది, వంటకాలు గమనించారు. అనంతరం విద్యార్థుల విద్యాసామర్థ్యాలను వివిధ ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన చేయాలని, చదువులో వెనకబడిన విద్యార్థుల విద్యాప్రగతి మెరుగుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఆయన వెంట ప్రధానోపాధ్యాయుడు కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

బొబ్బిలిలో 'స్వీప్' ప్రారంభం



మాట్లాడుతున్న ఆర్‌డీవో శేషశైలజ

బొబ్బిలి: స్థానిక పట్టణంలో స్వీప్(సిస్టమేటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్, ఎలక్టోరల్ పార్టిసిపేషన్ ప్రోగ్రాం) కార్యక్రమాన్ని ఆర్‌డీవో పి.శేషశైలజ గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనాయుడు సిగ్నేచర్ వాల్‌పై తన సంతకాన్ని చేశారు. నా ఓటు నా హక్కు.. నా ఓటు.. నా గర్వం అనే పేరిట నిర్వహించిన ఈ కార్యక్రమంలో అర్హులైన వారంతా ఓటరుగా చేరాలని, ఎన్నికల్లో తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని ఆర్‌డీవో పిలుపునిచ్చారు. ఎన్నికల్లో ఓటుహక్కు వినియోగించుకునేలా ఓటర్లను చైతన్యపరచడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యమన్నారు. కార్యక్రమంలో తహసీల్దారు డోల రాజేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ ఎస్.శ్రీనివాసరావు, ఎస్ఐ చదలవాడ సత్యనారాయణ, ఎస్‌టీవో సత్యనారాయణ, హౌసింగ్ ఏఈ అల్లు సూర్యనారాయణ తదితరులు కూడా పాల్గొని, సిగ్నేచర్ వాల్‌పై సంతకాలు చేశారు.

నేడు వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ విస్తృత స్థాయి సమీక్ష

రాజాం: పట్టణంలోని జీఎంఆర్ ఐటీ పక్కన గల ఎస్ఆర్ కన్వెన్షన్ హాల్‌లో వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ విస్తృత స్థాయి సమీక్ష సమావేశం శుక్రవారం నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే కంబాల జోగులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం రెండు గంటలకు జరగనున్న సమీక్షకు వైఎస్సార్‌సీపీ రీజనల్ కో ఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి, జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్, జెడ్పీ వైస్ చైర్మన్ సిరిపురపు జగన్మోహనరావు, హాజరవుతారని పేర్కొన్నారు. రాజాం పట్టణంతో పాటు రాజాం, రేగిడి, వంగర, సంతకవిటి మండలాల వైఎస్సార్‌సీపీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు హాజరుకావాలని పిలుపునిచ్చారు.